క్లుప్తంగా

అసిరి తల్లి ఉత్సవాలు ప్రారంభం


అమ్మవారిని జంగిడిలో ఊరేగిస్తున్న భక్తురాలు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని తేలుకుంచి గ్రామ దేవత అసిరమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం అమ్మవారిని ప్రజలు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. సంబరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

ఆలయ వార్షికోత్సవం

కోటబొమ్మాళి: మండలంలోని జర్జంగి పంచాయతీ గుంజిలోవ గ్రామంలో ఉన్న వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా విశేష పూజలు చేపట్టారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త పేడాడ భారతి చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం నేడు

మందస: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారంనిర్వహించనున్నట్లు ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన జరిగే సమావేశానికి సభ్యులంతా హాజరవ్వాలని కోరారు. అధికారులంతా సమగ్ర నివేదికలను తీసుకురావాలని సూచించారు.

26 నుంచి తర్లాకోట సంబరాలు

కాశీబుగ్గ: పలాస మండలం పురాతన తర్లాకోట వద్ద ఉన్నటువంటి తర్లాకోట గ్రామంలో ఈనెల 26 నుంచి గ్రామ దేవత సంబరాలు ప్రారంభం కానున్నాయని సంబరాల కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి శ్రీపుల్కాసుని అమ్మవారికి ఈనెల 30వ తేదీ వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని 6వ వార్డు పొందరవీధిలో జెమ్స్ ఆస్పత్రి సిబ్బంది బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రారంభించారు. 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదిరెడ్డి, 6, 8, 9 వార్డు కౌన్సిలర్లు పరపటి మంజులత, పల్లంటి మధుముర్తి, బచ్చు జగన్, పిలక సంతోష్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయంపై అవగాహన

కవిటి: సమీకృత వ్యవసాయ విధానాల ద్వారా ప్రతీ రైతు కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఐఎఫ్‌సీ ఏపీఎం ఈశ్వరరావు అన్నారు. మండలంలోని ఆర్.బైరిపురంలో రైతు ఉత్పత్తిదారుల బోర్డు ఆఫ్ డైరెక్టర్స్, ఏపీఎం కె.గోవిందరావు ఆధ్వర్యంలో రైతులతో సమావేశం బుధవారం నిర్వహించారు. 300 కుటుంబాల రైతులకు ఏడాదంతా ఆదాయం కల్పించడమే ఉద్దేశమని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

'జీడికి మద్దతు ధర ప్రకటించాలి'

కాశీబుగ్గ: జీడి పంటకు మద్దతు ధర ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహన్‌రావు కోరారు. ఈ మేరకు పలాసలో రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. బస్తాను రూ.16 వేలుకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, పౌర హక్కుల సంఘం నాయకులు పిండి వెంకటరావు, రైతాంగ సాధన కమిటీ నాయకులు నల్ల హడ్డి, కె.హేమారావు చౌదిరి, వంకల మాధవరావు, జి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని బైపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కోడ కామరాజు(39) గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. మృతునికి భార్య ధనలక్ష్మి, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు మృతి చెందడంతో కుటుంబం వీధిన పడిందని కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు, స్థానికులు కోరుతున్నారు.

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి


మందస: భేతాళపురంలో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం


కవిటి: సీహెచ్ కపాసుకుద్దిలో ప్రశంసా పత్రాలతో వలంటీర్లు


సోంపేట: వలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం


సోంపేట: వలంటీర్లతో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

సోంపేట: వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. కొర్లాం సచివాలయం పరిధిలోని వలంటీర్లను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ వలంటీర్లు అందిస్తున్న సేవలు గొప్పవన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్‌రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబురావు, తామాడ మోహన్, బట్టి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

మందస: వలంటీర్ల సేవలు గొప్పవని భేతాళపురం సర్పంచ్ మామిడి సింహాద్రి, ఎంపీటీసీ సభ్యుడు సూరాడ వాసు అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వలంటీర్లను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ వలంటీర్లు నిష్పక్షపాతంగా సేవలు అందిస్తుండడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి కూర్మారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడతాల మనోజ్, సింహాచలం, గుంటు కపిల్, కీలు మోహనరావు, జుత్తు తెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండల కేంద్రంలోని 1, 2 సచివాలయాలకు చెందిన 52 మంది వలంటీర్లను బుధవారం సన్మానించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ కాల్ల సంజీవరావు, కొత్తమ్మ తల్లి కమిటీ చైర్మన్ బోయిన కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు అట్టాడ మురళీమోహనరావులు వలంటీర్లను సత్కరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు దాసరి మోహనరావు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు ఉపేంద్ర, మోహన్, వెల్ఫేర్ అసిస్టెంట్ పేడాడ మాధవి తదితరులు పాల్గొన్నారు.

చీపుర్లపాడులో...

చీపుర్లపాడు సచివాలయంలో వలంటీర్లను సన్మానించారు. సర్పంచ్ నేతింటి అప్పలస్వామి, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న వలంటీర్ల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యదర్శులు డి.మహేష్, నరేష్, వీఆర్వో అక్తర్ జబీనా తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా నేరుగా లబ్ధిదారులకు చేరవేయడంలో వలంటీర్ల పాత్ర అమోఘమని సర్పంచ్‌లు గూడ గిరిజ, పిట్ట గీతారాణి అన్నారు. మండలంలోని గరుడభద్ర సచివాలయంలో గ్రామ వలంటీర్లను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్ట సుగుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, పిట్ట మురళి, వై.ఆనందరావు, చెల్లూరి ధనరాజ్, లత, విజయలక్ష్మి, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: మండలంలో దిమ్మిడిజోల సచివాలయం పరిధిలోని వలంటీర్లను వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో దీనబంధుపురం సర్పంచ్ మడపాల సంజీవరావు, రేగల కూర్మారావు, దిమ్మిడిజోల పంచాయతీ కన్వీనర్ కొల్లి శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి రమణబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: పట్టణంలోని పురుషోత్తపురం సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చాట్ల తిరుపతి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కవిటి: గ్రామాల్లో వలంటీర్ల సేవలు అభినందనీయమని సర్పంచ్ కాయ దమయంతి, మండల మత్స్యకార రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కాయ భీమసేన్ అన్నారు. మండలంలోని సీహెచ్ కపాసుకుద్ది పంచాయతీలో గ్రామ వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు.


కోటబొమ్మాళి: వలంటీర్లను సన్మానిస్తున్న సర్పంచ్ సంజీవరావు తదితరులు


కోటబొమ్మాళి: చీపుర్లపాడులో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం


వజ్రపుకొత్తూరు రూరల్: గరుడభద్రలో వలంటీర్లతో ప్రజాప్రతినిధులు


నందిగాం: వలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం


ఇచ్ఛాపురం: వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేష్

సకాలంలో సేవలు అందజేయాలి


మాట్లాడుతున్న వ్యవసాయ సంచాలకుడు జగన్మోహనరావు

సోంపేట: ఆర్‌బీకేల ద్వారా రైతులకు సకాలంలో సేవలు అందజేయాలని సోంపేట సహాయ వ్యవసాయ సంచాలకుడు కె.జగన్మోహనరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు మండలాల వ్యవసాయ సహాయకులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకుల పనితీరు పరిశీలించారు. ఖరీఫ్ కాలం సమీపిస్తున్నందున రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఖరీఫ్ విత్తనాలు, పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన రైతుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. రైతుల సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సోంపేట, ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి వ్యవసాయాధికారులు బి.నర్సింహమూర్తి, పి.శ్రీదేవి, ధనుంజయం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భాగస్వాములు కావాలి


పాటలు పాడుతున్న విద్యార్థులు

టెక్కలి: శాస్త్రీయ సమాజ నిర్మాణంలో విద్యార్థులంతా భాగస్వాములు కావాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళీధర్ అన్నారు. స్థానిక ఆదిఆంధ్రావీధిలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శాస్త్రీయ అవగాహనతో నేర్చుకున్న అంశాలు నిత్య జీవితంలో ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు నైతిక విలువలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. వేసవి శిబిరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కె.కామేశ్వరరావు, పి.ధర్మారావు, టి.మాధవరావు, అనిత తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులు పాటలు, డాన్సులతో సందడి చేశారు.

'భావితరాలకు బాధ్యతగా అందించాలి'


శీమూరులో చైతన్య ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


నెలవంకలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: విద్యుత్ శక్తి, శిలాజ ఇంధనాలు అవసరమైన మేరకు మాత్రమే వినియోగించి, భావితరాలకు సంపదగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కాశీబుగ్గ రేంజర్ ఎం.మురళీకృష్ణనాయుడు అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని శీమూరు, నెలవంక గ్రామాల్లో బుధవారం అవగాహన సదస్సులు, చైతన్య ర్యాలీలు నిర్వహించారు. నీటిని పొదుపుగా వాడుకోవడం, విద్యుత్‌ను అవసరం మేరకు పొదుపుగా వాడుకోవడం, పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వినియోగంలో భవిష్యత్‌కు మంచి బాటలు వేయడంపై అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ రాఘవయ్య, బీట్ ఆఫీసర్ రవికుమార్ అవగాహన కల్పించారు.

క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం

● పిరియా సాయిరాజ్


సోంపేట: విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న సాయిరాజ్ తదితరులు


కంచిలి: టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న కృష్ణారావు

సోంపేట: క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని బారువ గ్రామంలో వైఎస్సార్‌సీపీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు సాయిరాజ్ చేతులమీదుగా ట్రోఫీలు బుధవారం అందజేశారు. టోర్నమెంట్‌లో బారువ గ్రామానికి చెందిన ఎంవైసీసీ టీమ్ విన్నర్‌గా నిలవగా, డి.గొనపపుట్టుగ టీమ్ రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా సాయిరాజ్ మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, పార్టీ నాయకులు తామాడ పద్మావతి, మద్ది సునీత, భువనేశ్వర్ పాణిగ్రాహి, దున్న మాధవరావు, బట్టి మాధవరావు, ధర్మారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: వివిధ ప్రాంతాలకు చెందిన ఆటగాళ్లు ఒకచోట నిర్వహించే క్రీడల్లో పాల్గొనడం వలన వారి మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని మండల వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు అన్నారు. మండలంలోని ముండల పంచాయతీ పరిధి జిల్లుండ గ్రామంలో స్థానిక యువత నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు రత్నాల సారథి చౌదరి, సురేష్, శంబాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి బహుమతి అందజేత


బహుమతి అందజేస్తున్న డీఎస్పీ నాగేశ్వరరెడ్డి

వజ్రపుకొత్తూరు రూరల్: ఇటీవల కాశీబుగ్గలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాగృతి ఫర్ యూత్ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీల్లో గరుడభద్ర గ్రామానికి చెందిన అర్లి పూజ అనే విద్యార్థిని ప్రతిభ కనబర్చింది. దీంతో ఆమెకు కాశీబుగ్గ డీఎస్పీ నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా బుధవారం బహుమతి అందజేశారు. కార్యక్రమంలో సీఐ శంకరరావు, ఎస్ఐ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని బైరెడ్లపుట్టుగకు చెందిన సంగీత కళాకారుడు తోట రామారావు కేన్సర్‌తో బాధపడుతుండడంతో ఎస్జీఎఫ్ సంస్థ ఉదారంగా స్పందించి ఆర్థిక సాయమందించింది. బుధవారం ఆ గ్రామానికి వెళ్లి బాధితుడు రామారావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20000 అందజేశారు. దీంతో సంస్థ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. మరింతమంది దాతలు ముందుకు రావాలని కోరారు.

మండలానికి విద్యా కానుక కిట్లు


షూస్ వివరాలు నమోదు చేస్తున్న దృశ్యం

కంచిలి: రానున్న విద్యా సంవత్సరంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించేందుకు జగనన్న విద్యా కానుక పథకంలో భాగంగా షూస్ మండలానికి చేరాయి. మొత్తం 6,924 జతల షూస్ రాగా, వీటిలో బాలురకు చెందిన 3,662, బాలికలకు చెందిన 3,262 జతలు వచ్చాయని ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్ గురువారం తెలియజేశారు. వీటిని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భద్రపర్చామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు అందించనున్నట్లు తెలియజేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


సంక్షేమ పథకాలు వివరిస్తున్న పిరియా సాయిరాజ్ తదితరులు

సోంపేట: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని కొర్లాం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ లోకేశ్వర్ రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, ఇచ్ఛాపురం, కంచిలి ఏఎంసీ చైర్మన్లు ఎన్.బాబూరావు, బతకల మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

పల్లె రహదారులకు మోక్షం

వజ్రపుకొత్తూరు రూరల్: ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని పల్లె రహదారులకు వైఎస్సార్‌సీపీ హయాంలో మోక్షం లభిస్తోందని అక్కుపల్లి సర్పంచ్ లండ లోలాక్షి అన్నారు. గ్రామంలో సుమారు రూ.4 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే గ్రామంలో సుమారు రూ.3.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. మంత్రి సీదిరి అప్పలరాజు సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ఆమెతో పాటు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు లండ రామలింగం తదితరులు ఉన్నారు.

సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

మందస:


ర్యాలీ నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళలు

స్వయంశక్తి సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. మండలంలోని భైరిసారంగపురం పంచాయతీలో బుధవారం స్వయంశక్తి సంఘాల మహిళలతో జరిగిన సోషల్ మొబలైజేషన్ క్యాంపైన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘాల్లో చేరని సభ్యులను గుర్తించి, తక్షణమే కొత్త సంఘాలు కానీ, ఖాళీగా ఉన్న సంఘాల్లో గానీ చేర్పించాలని సూచించారు. ఎన్‌పీఏ సంఘాల నుంచి రికవరీ చేయించాలని, శతశాతం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. తరుచూ సమావేశాలు నిర్వహించి, సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీవోఏలు బి.రాణి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

నేటితో 200 రోజులు పూర్తి

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించి గురువారంతో 200 రోజులు పూర్తవుతుందని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దీనిలో భాగంగా కంచిలి మండల కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాయంత్రం 4 గంటలకు స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించనున్నట్లు తెలియజేశారు. అనంతరం 200వ రోజును పురస్కరించుకొని కేక్ కట్‌చేసి పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో సంతోషాన్ని పంచుకోవడం జరుగుతుందన్నారు. తదుపరి కంచిలి–1 సచివాలయం పరిధిలో 1, 2, 3, 4, 5, 6, 7 వార్డుల పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య


విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న హెచ్ఎం రాధాకృష్ణన్

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఈదుపురం పాఠశాల హెచ్ఎం సదాశివుని రాధాకృష్ణన్ అన్నారు. మండలంలోని సీలాపుట్టుగ గ్రామాన్ని బుధవారం సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. తమ పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రతీ ఏడాది ఉచితంగా జగనన్న విద్యా కానుక కిట్లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం సౌకర్యం ఉంటుందని తెలియజేశారు. నాడు–నేడు కార్యక్రమంతో పాఠశాలలో అద్భుతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయనతో పాటు పేరెంట్స్ కమిటీ సభ్యుడు శంకరరావు ఉన్నారు.